క్లుప్తంగా

జగనన్న ఆరోగ్య సురక్ష.. ప్రజారోగ్యానికి భరోసా



జగనన్న ఆరోగ్య సురక్ష పరీక్షలను పరిశీలిస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు స్వామి సత్యనారాయణ

మునగపాక : జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ప్రజలకు మేలు జరుగుతుందని జెడ్పీటీసీ సభ్యుడు పెంటకోట స్వామి సత్యనారాయణ పేర్కొన్నారు. మునగపాకలో ఆరోగ్య సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష సర్వే కార్యక్రమాన్ని ఆయన ఆదివారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజల ఆరోగ్యానికి భరోసాగా నిలుస్తుందన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సురక్ష కార్య క్రమం విజయవంతంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు భాగస్వామ్యం కావాలన్నారు.ఇటువంటి కార్యక్రమం ద్వారా ప్రజల ఆరోగ్య వివరాలు తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు. కార్య క్రమంలో ఆరోగ్య పర్యవేక్షకులు ఉమామహేష్, ఏఎన్ఎం దేవకి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కొత్తగా మంజూరైన పింఛన్ల పంపిణీ



నీలిగుంటలో పింఛను అందిస్తున్న సర్పంచ్ వరహాలబాబు

కోటవురట్ల: నీలిగుంటలో కొత్తగా మంజూరైన పింఛన్లను ఆదివారం పంపిణీ చేశారు. సర్పంచ్ వరహాలబాబు చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. సర్పంచ్ వరహాలబాబు మాట్లాడుతూ తమ గ్రామంలో కొత్తగా ఆరుగురికి పింఛన్లు మంజూరైనట్టు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ రాజకీయం లేకుండా పింఛన్లు మంజూరు చేస్తోందన్నారు.

బీబీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మట్టి విగ్రహాల పంపిణీ



నక్కపల్లిలో బీబీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మట్టి గణపతి ప్రతిమలు పంపిణీ చేస్తున్న దృశ్యం

నక్కపల్లి : వినాయక చవితిని పురస్కరించుకుని మట్టితో తయారు చేసిన గణపతి విగ్రహాలనే పూజించాలని కేజీహెచ్ వైద్యుడు డాక్టర్ బి.బంగారయ్య కోరారు. ఆదివారం ఆయన నియోజకవర్గంలో నాలుగు మండలాల్లోను బీబీఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచితంగా మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసిన విగ్రహాలను పూజించడం వల్ల పర్యావరణానికి హాని కలుగుతుందన్నారు. ప్రజల్లో చైతన్యం రావాలనే ఉద్దేశ్యంతో మట్టి గణపతి ప్రతిమలను పంపిణీ చేస్తున్నామన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో పంట దిగుబడుల పెంపు

మునగపాక : ప్రకృతి వ్యవసాయం ద్వారా పంట దిగుబడులు పెరుగుతాయని తద్వారా ఆదాయం పెంచుకోవచ్చని ప్రకృతి వ్యవసాయం శిక్షకులు వెంకటరమణ, సత్యనారాయణ పేర్కొన్నారు. మునగపాక మండలం గణపర్తిలో ప్రకృతి వ్యవసాయం ద్వారా కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసా యం ద్వారా పంట ఆరోగ్యవంతంగా ఉంటుందన్నారు. భూసారం పెరుగుతుందన్నారు. రసాయనిక ఎరువుల వినియోగం తగ్గించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ చదరం నాయుడు, పాలసంఘ అధ్యక్షులు చదరం కొండలరావు, రైతులు పాల్గొన్నారు.

గౌతమ పఠన మందిరం సేవలు అభినందనీయం

మునగపాక : విద్యాభివృద్ధికి గౌతమ పఠన మందిరం సేవలు అభినందనీయమని వైఎస్సార్‌సీపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్ కొనియాడారు. సంతబయిల వినాయక కళ్యాణ మండపంలో శనివారం రాత్రి వినాయక ఆలయ కమిటీ చైర్మన్ మందపాటి రాము సమకూర్చిన స్టడీ మెటీరియల్‌ను ప్రసాద్ విద్యార్థులకు అందజేశారు. పఠన మందిర కార్యదర్శి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మందిర అధ్యక్షుడు సూరిబాబు, సర్పంచ్ అప్పారావు, ఎంపీపీ జయలక్ష్మి, జెడ్పీటీసీ స్వామి సత్యనారాయణ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ అచ్చి య్యనాయుడు, ఎంపీటీసీ గణేష్, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి రామ్మోహనరావు, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ కనకలక్ష్మి అప్పారావు పాల్గొన్నారు.



మునగపాకలోని పురాతన వినాయక ఆలయం



కొత్తపేటలో బీజేపీ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాలను అందజేస్తున్న రాముడు



మట్టి వినాయక విగ్రహాలను అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ అచ్చియ్యనాయుడు

విఘ్నేశ్వరుని పూజకు వేళాయె...



మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేస్తున్న తోట నగేష్, దగ్గుపల్లి సాయిబాబా



ఎస్.రాయవరంలో మట్టి ప్రతిమలను పంపిణీ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



అచ్యుతాపురం జంక్షన్‌లో మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేస్తున్న బీజేపీ నేతలు

మునగపాక : మండల వ్యాప్తంగా వినాయక నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. సోమవారం ఉదయం వినాయక చవితి వేడుకలను భక్తి శ్రద్ధలతో జరుపుకోవడానికి అవసరమయ్యే చర్యలు పూర్తయ్యాయి. ఇప్పటికే యువకులు పందిళ్లను ఏర్పాటు చేశారు. మునగపాకలోని సంతబయిల సుమారు 150 సంవత్సరాల చరిత్ర కలిగిన వినాయక ఆలయంలో వినాయక చవితి వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్టు ఆలయ చైర్మన్ మందపాటి రాము తెలిపారు. ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా వినాయక చవితి వేడుకలను జరుపుకోవాలని ఎస్ఐ అలీ కోరారు.

వాడవాడలా చవితి సందడి

రాంబిల్లి : వాడవాడలా వినాయక చవితి సందడి నెలకొంది. ఆదివారం సాయంత్రం నుంచి వినాయకుని విగ్రహాలను మండపాలకు తరలించే కార్యక్రమాన్ని నిర్వహించారు. గణనాధుడి నవరాత్రి ఉత్సవాలు సోమవారం ప్రారంభం కానున్నాయి. వీధివీధిలో విగ్రహాలను ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో ఇతర ప్రాంతాల నుంచి పూజలకు పురోహితులను తీసుకువస్తున్నారు.

పర్యావరణ హితంగా వేడుకలు జరపాలి

పాయకరావుపేట : పర్యావరణ హితంగా చవితి వేడుకలు జరుపుకోవాలని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ తోట నగేష్, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు దగ్గుపల్లి సాయిబాబా అన్నారు. స్థానిక వైఎస్సార్ శాఖా గ్రంథాలయం వద్ద గ్రంధి శ్రీనివాసరావు సమకూర్చిన మట్టి వినాయక విగ్రహాలను భక్తులకు పంపిణీ చేశారు. పాండురంగ దేవస్థానం మాజీ చైర్మన్ యాళ్ళ వరహాలు, తాపీ మేస్త్రీల సంఘం అధ్యక్షుడు మజ్జూరి నారాయణరావు పాల్గొన్నారు. కాంగ్రెసు పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి జగతా శ్రీనివాస్ పార్టీ కార్యాలయం వద్ద మట్టి గణపతి విగ్రహాలను భక్తులకు పంపిణీ చేశారు.

రాంబిల్లి: కొత్తపేటలో బీజేపీ ఆధ్వర్యంలో ఆదివారం మట్టి గణపతుల విగ్రహాలను పంపిణీ చేశారు. తొలుత ప్రధాని మోదీ జన్మదిన వేడుకలు పార్టీ మండల అధ్యక్షుడు కారె రాముడు ఆధ్వర్యంలో నిర్వహించారు. మోదీ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో గోవిందరెడ్డి, నూకరాజు , శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మట్టి వినాయక ప్రతిమల పంపిణీ

మునగపాక : ప్రతి ఒక్కరూ మట్టి వినాయక విగ్రహాలను పూజించాలని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఆడారి అచ్చియ్యనాయుడు పిలుపునిచ్చారు. మునగపాకలోని అయ్యప్పస్వామి ఆలయ ప్రాంగణంలో ఆదివారం మట్టి వినాయక విగ్రహాలను ఆయన పంపిణీ చేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి రామ్మోహనరావు, కమిటీ సభ్యులు వెలగా శ్రీనివాసరావు, సత్యనారాయణ, కిరణ్ పాల్గొన్నారు.

ఎస్.రాయవరం : మట్టి గణపతిలను పూజించి పర్యావరణ కాలుష్యాన్ని నివారించాలని కేజీహెచ్‌సీ వైద్యులు బంగారయ్య అన్నారు. అడ్డురోడ్డు కేంద్రంగా ఆదివారం వెయ్యి మట్టిగణపతి ప్రతిమలను భక్తులకు పంపిణీ చేశారు. ఎస్.రాయవరంలో వైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీ జిల్లా కమిటీ కార్యదర్శి కొణతాల శ్రీనివాసరావు 300 మట్టి ప్రతిమలను పంపిణీ చేశారు. వైఎస్సార్‌సీపీ నాయకులు లక్కోజు ఆదిమూర్తి, కర్రి పెదబాబ్బాయి, శివ, ఈశ్వరరావు, కుర్రా కాశి ఉన్నారు.

అచ్యుతాపురం(అనకాపల్లి): అచ్యుతాపురంలో ఆదివారం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మట్టి వినాయకుడ్ని పూజిద్దాం-పర్యావరణాన్ని కాపాడుదాం అనే నినాదంతో ప్రధాని మోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని విగ్రహాలను పంపిణీ చేసినట్టు బీజేపీ నియోజక వర్గ కన్వీనర్ రాజాన సన్యాసినాయుడు తెలిపారు. 1500 మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు కూంద్రపు నాయుడు బాబు, రాజాన రాజు, మేరుగు కాసు బాబు, బండారు కన్నంనాయుడు, కాకర దుర్గినాయుడు, ధర్మాల వరహా గోవింద రెడ్డి, కారె రాముడు పాల్గొన్నారు.

ఉత్సవ నిర్వాహకులూ ఇవి గమనించండి...



రూరల్ ఎస్ఐ కె.సన్నిబాబు

యలమంచిలి : వినాయక పర్వదినం సందర్భంగా యలమంచిలి మండలంలో అన్ని గ్రామాల్లో వినాయక మండపాలు.పందిళ్లకు పోలీసుల అనుమతులు తప్పనిసరిగా పొందాలని యలమంచిలి రూరల్ ఎస్ఐ కె.సన్నిబాబు ఆదివారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాలివి.

- మండలంలో వినాయక చవితి సందర్భంగా గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న మండపాల కమిటీ సభ్యులు 5 లేదా అంతకంటే ఎక్కువ మంది కమిటీగా ఏర్పడి వారి వివరాలు రూరల్ పోలీస్‌స్టేషన్‌లో తెలిపి వారి గుర్తింపు కార్డు నకలు కాపీలు అందజేయాలి.
- ప్రైవేట్ లేదా పంచాయతీ మున్సిపాలిటీకి సంబంధించిన స్థలాల్లో ఏర్పాటు చేస్తే ముందుగా స్థల యజమాని లేదా, పంచాయతీ అనుమతి తీసుకోవాలని, అలాగే ఫైర్, విద్యుత్ శాఖ అనుమతులు తీసుకోవాలి.
- పందిళ్ల వద్ద అగ్ని ప్రమాదాలు సంభవించకుండా ఇసుక, నీళ్లు ఏర్పాటు చేసుకోవాలి. మండపాల వద్ద ప్రకాశవంతమైన లైట్ల వినియోగంలో షార్ట్ సర్క్యూట్ నివారణ జాగ్రత్తలు పాటించాలి.
- విగ్రహాల ఎత్తు, బరువు, ఉత్సవ వివరాలు, నిమజ్జనానికి వినియోగించే వాహనం వివరాలు విధిగా తెలియజేయాలి. వాహనం నడిపే వ్యక్తి డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి.
- పందిళ్లు, మండపాలు వద్ద శబ్దకాలుష్యం నివాస ప్రాంతాల్లో పగలు 55, రాత్రి 45 డెసిబల్స్ మించకూడని విధంగా స్పీకర్లు ఉపయోగించాలి. అది కూడా ఉదయం 6 గంటలు నుంచి రాత్రి 10 గంటలు వరకు మాత్రమే ఉపయోగించాలి.
- అదేవిధంగా ఊరేగింపులో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా కమిటీ సభ్యులు బాధ్యత వహించాలని, ట్రాఫిక్ అంతరాయం కలిగించరాదని, ఊరేగింపులో అనుచిత ప్రదర్శనలు, అశ్లీల నృత్యాలు నిర్వహించరాదని, నిబంధనలు అతిక్రమిస్తే నిర్వాహకులపై చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు



విశ్వకర్మ చిత్రపటానికి పూలమాల వేసిన వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు ప్రసాద్

యలమంచిలి : దేవ శిల్పి, వాహనాలకు, ఆయుధాలకు అధిపతి విశ్వకర్మ అని గ్రంథాలయ అధికారి వి.ఆనంద్ అన్నారు. ఆదివారం యలమంచిలి శాఖాగ్రంథాలయంలో విశ్వకర్మ చిత్రపటానికి పాఠకులు, వక్తలు, విశ్రాంత ఉపాధ్యాయులు పూలమా ల వేసి జ్యోతి ప్రజ్వలనం చేశారు. ఈ సందర్భంగా విశ్రాంత వైస్ ప్రిన్సిపాల్ వై.అప్పారావు మాట్లాడుతూ త్రిమూర్తుల్లో ఒకరైన బ్రహ్మదేవుడు కుమారుడు విశ్వకర్మ అని, సూర్యుడు సింహరాశి నుంచి కన్యారాశిలోకి ప్రవేశించే సమయంలో విశ్వకర్మ జయంతి వేడుక జరుపుకోవడం ఆనవాయితీగా వ వస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు ఆడారి పూరి జగన్నాథం, ఉపాధ్యాయులు, పాఠకులు, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో..

మునగపాక : మునగపాక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఆదివారం విశ్వకర్మ జయంతి కార్యక్రమం నిర్వహించారు. ముందుగా విశ్వకర్మ చిత్రపటానికి వైఎస్సార్‌సీపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్ పూలమాల వేశారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ ప్రపంచానికే అసలైన సృష్టికర్తగా విశ్వకర్మ పేరుగాంచారన్నారు. మహాభారతంలో విశ్వకర్మను వేయి కళలకు అధినేతగా అభివర్ణించేవారన్నారు. పలు పట్టణాలను నాలుగు యుగాల్లో నిర్మించారన్నారు. ఎంపీపీ మళ్ల జయలక్ష్మి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఆడారి అచ్చియ్యనాయుడు, మాజీ వైస్ ఎంపీపీ దొడ్డి వరహా సత్యనారాయణ, మూలపేట సర్పంచ్ భీశెట్టి గంగప్పలనాయుడు, మాజీ సర్పంచ్ జగన్నాథరావు, సచివాలయ కన్వీనర్ కొండలరావు, రాజాన బుజ్జి, పెంటకోట శ్రీనివాసరావు, పార్టీ జిల్లా కార్యదర్శి శంకర్ పాల్గొన్నారు.

శాఖా గ్రంథాలయంలో..

అచ్యుతాపురం(అనకాపల్లి): అచ్యుతాపురం శాఖా గ్రంథాలయంలో ఆదివారం విశ్వకర్మ జయంతిని నిర్వహించారు. గ్రంథాలయాధికారి కోటేశ్వరరావు చేతుల మీదుగా విశ్వకర్మ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. విశ్వకర్మ గురించి విద్యార్థులకు వివరించారు.

క్విజ్ పోటీలలో శ్రీ ప్రకాష్ విద్యార్థుల ప్రతిభ



క్విజ్ పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులు

పాయకరావుపేట : భారత్ వికాస్ పరిషత్ తుని వారితో నిర్వహించబడిన భారత్ కో జానో క్విజ్ బ్రాంచ్ పోటీలలో సీనియర్స్, జూనియర్స్ విభాగా ల్లో శ్రీ ప్రకాష్ విద్యార్థులు సత్తా చాటారు. రెడ్ క్రాస్ భవనంలో నిర్వహించిన ఈ పోటీల్లో తుని, పాయకరావుపేట, పరిసర ప్రాంతాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన 60 మంది విద్యార్థు లు సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లో పోటీ పడగా సీనియర్స్ విభాగంలో ఇ.హర్షిత (10 వ తరగతి), ఆర్.లలిత శరణ్య (10 వ తరగతి) ప్రథమ స్థానా న్ని, అలాగే జూనియర్స్ అజితేష్ త్రిపాఠి (8 వ తరగతి), కె.ఎస్.ఎస్.జి.గణేష్ పార్థు (7 వ తరగతి) ప్రథమ స్థానాన్ని సాధించి విశాఖపట్నంలో జరగబోయే రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించారు.

ఈ సందర్భంగా భారత్ వికాస్ పరిషత్ కార్యదర్శి మాట్లాడుతూ భారత్ కో జానో క్విజ్ పోటీలలో శ్రీ ప్రకాష్ విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అవ్వడం అభినందనీయమన్నారు. విజేతలను శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల అధినేత నరసింహారావు, సంయుక్త కార్యదర్శి విజయ్ ప్రకాష్, సీనియర్ ప్రిన్సిపాల్ మూర్తి అభినందించారు.